batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

29 జూలై 2026
బుధవారం

నకిలీ ధృవీకరణ పత్రాల

## దందా భగ్నం

ముగ్గురు అరెస్ట్

నకిలీ రబ్బరు ముద్రలు, కంప్యూటర్ పరికరాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం




02



02

రైల్వే ప్రాజెక్టులకు

## అనుమతులు మంజూరు చేయాలి

**కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి**

వెబ్ డెస్క్, బతుకమ్మ :పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి కోరారు. న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ని మంగళవారం ఎంపీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వేలకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా నవీపేట రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని, అలాగే డిచ్‌పల్లి రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గడంతో పాటు, రైల్వే క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాలు నివారించబడి ప్రయాణ భద్రత మరింత మెరుగుపడుతుందని ఎంపీ వివరించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.




## నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు

# అండగా ఉంటాం

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

02

వెబ్ డెస్క్, బతుకమ్మ :నేరెళ్ల ఘటనలో మృతిచెందిన గంధం గోపాల్ కుటుంబ సభ్యులను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆమె, నేరెళ్ల ఘటన తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకునే విషాదకర సంఘటన అని వ్యాఖ్యానించారు. ఈ ఘటన జరిగిన సమయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వ కుటుంబంలో తాను కూడా సభ్యురాలినేనని పేర్కొంటూ, ఆ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బాధితులకు క్షమాపణలు చెబుతున్నానని కవిత అన్నారు. ఇసుక అక్రమ రవాణా, ధనదాహం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.





02

అత్యాధునిక పరిశ్రమలకు

## తెలంగాణ కట్టుబడి ఉంది

**స్కైరూట్ ఏరోస్పేస్ వ్యవస్థాపకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

వెబ్ డెస్క్, బతుకమ్మ :అత్యాధునిక సాంకేతిక పరిశ్రమలు, స్టార్టప్‌ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## డెన్వర్ ఉత్సవ్ ఈవెంట్‌లో సుమ కనకాల

తెలుగు కుటుంబాలతో ఫ్యామిలీ నైట్ కార్యక్రమం

నిజామాబాద్‌కు చెందిన జాన్ లిబ్బి బాతుక సుమకనకాలకు ప్రత్యేక ఫోటోషూట్

02

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: అమెరికాలోని కొలరాడో రాష్ట్రం డెన్వర్ నగరంలో ఉత్సవ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన డెన్వర్ ఫ్యామిలీ నైట్ కార్యక్రమంలో ప్రముఖ యాంకర్ సుమ కనకాల పాల్గొన్నారు. డెన్వర్ ఫ్యామిలీ నైట్ కార్యక్రమంలో సుమ కనకాల ప్రేక్షకులతో కలిసిపోయి నిర్వహించిన సరదా ఆటలు, వినోద కార్యక్రమాలు, ఆత్మీయ సంభాషణలు తెలుగు కుటుంబాలకు స్వదేశంలో ఉన్న అనుభూతిని కలిగించాయి. అమెరికాలో వేల మైళ్ల దూరంలో ఉన్నా, ఆ సాయంత్రం ప్రతి ఒక్కరికీ తమ సొంత ఊరిలో ఉన్నట్టే అనిపించిందని వారు తెలిపారు.



ప్రజా సమస్యల పరిష్కారమే

## ప్రభుత్వ లక్ష్యం

ప్రజావాణిని పరిశీలించిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



02

హైదరాబాద్, బతుకమ్మ :ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.